ఉపాధ్యాయులకు సన్మానం

పెద్దేముల్, జూలై 19 : మండల పరిధిలోని రుక్మాపూర్ ప్రాథమికోన్నత పాఠశాల నుంచి బదిలీ పై వెళ్లిన ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మీ, వసంత,పుష్పలతను మాజీ సర్పంచ్ టి.రమేశ్ స్థానిక నాయకులతో కలిసి ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శివలీల, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ సుజాత, మాజీ స్కూల్ చైర్మెన్ పెద్ద కుర్వ శేఖర్, లక్ష్మణ్, ఉపాధ్యాయులు శివకుమార్, రమేశ్, అంగన్‌వాడీ టీచర్ లక్ష్మీ,తదితరులు పాల్గొన్నారు.

పూడూరు: క్రమశిక్షణతో విద్యాబోధన చేసే ఉపాధ్యాయులకు సమాజంలో మంచి గుర్తింపు ఉంటదని ఎంఈవో హరిశ్చందర్ పేర్కొన్నారు. శుక్రవారం పూడూరు మండలం ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన, నూతనంగా వచ్చిన ఉపాధ్యా యులకు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ చక్కటి విద్యను బోధించే ఉపాధ్యాయులను విద్యార్థులు చిరస్థాయిగా గుర్తుంచుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు సుభాన్‌రెడ్డి, భాస్కర్ రెడ్డి, వెంకటేశ్, రాజురెడ్డి, మల్లారెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.



బొంరాస్‌పేట: మండలంలోని తుంకిమెట్ల ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తూ ఇటీ వల జరిగిన పదోన్నతుల్లో పదోన్నతి పొంది ఇతర పాఠశాలలకు వెళ్లిన అలివేలు, పర మేశ్వరి లను శుక్రవారం పాఠశాలలో కాంప్లెక్స్ జీహెచ్ఎం హరిలాల్, హెచ్ఎం భద్రయ్య, ఉపా ధ్యా యులు ఉమాదేవి, రజిత, విద్యార్థులు ఘనంగా సత్కరించి, జ్ఞాపికలు అందజేసి వీడ్కోలు పలికారు. పాఠశాలలో ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. ఎన్నిమీదితండా పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్లిన శశివర్ణను కూడా శుక్రవారం సన్మానించి వీడ్కోలు పలికారు.

దోమ : మండల పరిధిలోని కిష్టాపూర్ పాఠశాలలో ఉపాధ్యాయులుగా సేవలు అందించి బదిలీపై వెళుతున్న సతీష్‌కుమార్, ప్రవీణ్, సుశీలను గ్రామస్తులు, ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించింది. మండల పరిధిలోని పలుగు తండా పాఠశాల ఉపాధ్యా యురాలు షహనాజ్ బదిలీపై వెళుతున్న సందర్భంగా పలుగు తండా గ్రామస్తులు, ఉపాధ్యా య బృం దం, విద్యార్థులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో కిష్టాపూర్ కాంప్లెక్స్ హెచ్ఎం లాల్యా నాయక్,హెచ్ఎం జలాలొద్దీన్,ఉపాధ్యాయులు చిరంజీవి, రాధిక, రాజ్ కుమార్, బాలకృష్ణ, పాఠశాల చైర్మన్ నీలాబాయి తదితరులు పాల్గొన్నారు.

కొడంగల్, జూలై 19: మున్సిపల్ పరిధిలోని పాతకొడంగల్ గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రమోషన్‌తో పాటు బదిలీపై వెళుతున్న ప్రిన్సిపాల్‌ను ఘనంగా సన్మానించి వీడ్కో లు తెలిపారు. శుక్రవారం గిరిజన గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ బలరాంనాయక్ ప్రమోషన్‌తో పాటు నర్సాపూర్‌కు బదిలీపై వెళ్లడాన్ని పురస్కరించుకొని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందంతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

నకలు పొందేందుకు దరఖాస్తుల ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ, జూలై 19: ఓయూ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షల జవాబు పత్రాల నకలు పొందేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఓ యూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జా మినేషన్స్ ప్రొఫెసర్ రాములు తెలిపారు. బీఎస్-ఎంఎస్ కంప్యూటర్ సైన్స్ (ఐదేళ్ల ఇంటిగ్రే టెడ్ కోర్సు) మొదటి, మూడు, అయిదో సెమిస్టర్ రెగ్యులర్, ఎమ్మెస్సీ ఆడియాలజీ, ఎమ్మెస్సీ (స్పీచ్ - లాంగ్వేజ్ ప్యాథలజీ) కోర్సుల మొదటి, మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షా ఫలితా లను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. జవాబు పత్రాల నకలు పొం దేందుకు ఒక్కో పేప ర్‌కు రూ.1,000 చొప్పున చెల్లించి వచ్చే నెల 1లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ ఫలి తాలపై చాలెంజ్ వాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఒక్కో పేపర్‌కు రూ.10 వేల చొప్పున చెల్లించి వచ్చే నెల 19వరకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఇతర వివరా లకు ఓయూ వెబ్‌సైట్ www. osmania. ac.inలో చూసుకోవచ్చన్నారు.

టాస్క్‌ఫోర్స్ దాడులు..నిషేధిత గుట్కా స్వాధీనం

కొడంగల్, జూలై 19: మండలంలోని రావులపల్లి గ్రామంలో టాస్క్ ఫోర్స్ అధికారులు దాడులు నిర్వహించి రూ.లక్షా 30వేల 125 విలువ గల నిషేధిత గుట్కాలను సీజ్ చేశారు. ఎస్పీ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఇన్‌చార్జి ఇన్‌స్పెక్టర్ ఎం.వెంకటేశం ఆధ్వర్యంలో శుక్రవారం దాడులు నిర్వహించారు. ఇందులో మండలంలోని రావులపల్లి గ్రామం లో శరణప్ప కిరాణ షాపులో నిర్వహించిన సోదాల్లో 55,970పౌచ్‌లు లభించాయని తెలిపారు. సీజ్ చేసిన నిషేధిత గుట్కాలను స్థానిక పోలీస్‌స్టేషన్‌కు అప్పగించడంతో పాటు దుకాణదారుడు శరణప్పపై కేసు నమోదు చేసినట్లు టాస్క్‌ఫోర్స్ అధికారులు తెలిపారు.

పెద్దేముల్: మండల పరిధిలోని ఆత్కూర్ గ్రామ శివారులో ఎస్ఐ గిరి సిబ్బందితో కలిసి విధులు నిర్వహిస్తుండగా ఓ ప్యాసింజర్ ఆటోను తనిఖీ చేయగా అందులో ఓ వ్యక్తి అనుమానస్పదంగా కనిపించడంతో విచారించగా అతని వద్ద 1030 వరకు నిషేధిత గుట్కా పాకెట్లు పట్టుబ డ్డాయి.వాటి విలువ రూ.2390 ఉంటుంది. ఈ గుట్కాలను మండల పరిధిలోని గాజీపూర్ గ్రామానికి చెందిన సలాం పాషా కర్ణాటక రాష్ట్రం కుంచారం నుంచి తరలిస్తుండగా పట్టుకున్నట్లు ఎస్ఐ కె.గిరి తెలిపారు.

సీజ్ చేసిన నిషేధిత గుట్కాలతో టాస్క్‌ఫోర్స్ అధికారులు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

పరిగి, జూలై 19 : రెండు బైకులు ఢీకొని కింద పడగా గుర్తు తెలియని వాహనం పై నుంచి వెళ్లడంతో ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన పరిగి పోలీస్‌స్టేషన్ పరిధిలోని గడిసింగాపూర్ సమీపంలో శుక్రవారం సా యంత్రం జరిగింది. పరిగి ఎస్ఐ సంతోష్ తెలిపిన వివరాల ప్రకారం బొంరాస్‌పేట్‌కు చెందిన నదీమ్-శేఖర్, సీతారాం-అశోక్‌లు వేర్వేరు బైక్‌లపై శుక్రవారం సాయంత్రం పరిగికి వస్తూ ఓ లారీని ఓవర్‌టేక్ చేశారు. ఈ క్రమంలో ముందు వెళ్తున్న బైక్ సైలెన్స ర్‌లో నదీమ్ నడుపుతున్న బైక్ ఇరుక్కొని రెండు బైక్‌లు కింద పడడంతో వాటిపై ప్ర యాణిస్తున్న నలుగురు కింద పడిపో యా రు. ఆ వెంటనే గుర్తు తెలియని వాహనం వారిపై నుంచి వెళ్లడంతో నదీమ్ మృతి చెందగా మిగతా ముగ్గురికి గాయాల య్యా యి. వారిని పరిగి ఆసుపత్రికి తరలించి చికిత్స జరిపించారు. ఈ మేరకు కేసు నమో దు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సంతోష్ తెలిపారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

పెద్దేముల్, జూలై 19 : పొలం గట్టు దాటు తుండగా విద్యుత్ షాక్ కొట్టి ఓ వ్యక్తి మర ణించిన సంఘటన గురువారం పెద్దేముల్ పోలీసు స్టేషన్ పరిధిలోని బండమీదిపల్లి గ్రామంలో జరిగింది. ఎస్ఐ కె.గిరి తెలిపిన వివరాల ప్రకారం...మండల పరిధిలోని బండమీదిపల్లి గ్రామానికి చెందిన ఓర్సు ఎల్లేష్ (40) కూలీ పనులు చేసుకొంటూ జీవనాన్ని సాగిస్తున్నాడు.గురువారం ఉద యం గ్రామానికి చెందిన మదిరె రాజు వ్యవసాయ భూమిలో పనులకు వెళ్లాడు. అదే సమయంలో వ్యవసాయ భూమిలో నీటి డ్రమ్మును తీసుకొనిరావడానికి వెళ్లా డు. ఇంతలో పొలం గట్టు దాటాడు. ప్రమా దవశాత్తు కరెంట్ వైరు ఎడమ కాలికి తగిలి విద్యుత్ షాక్‌తో అపస్మారకస్థితిలోకి వెళ్లడం తో గ్రామస్తులు చింతల రాములు, మదిరే రాజులు గమనించి ఏలేష్ కుటుంబ సభ్యు లకు సమాచారం అందించారు. అనంతరం చికిత్స నిమిత్తం తాండూరు ప్రభుత్వా సుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు.ఈ విషయమై మృతుడి తమ్ముడు హన్మంతు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ కె.గిరి తెలిపారు.

రౌడీ షీటర్ల కదలికపై నిఘా

వికారాబాద్, జూలై 19 : వికారాబాద్‌లోని రౌడీ షీటర్ల కదలికలపై పోలీసుల నిఘా ఉంటుందని సీఐ నాగరాజు తెలిపారు. శుక్రవారం ఎస్పీ నారాయణరెడ్డి అదేశా ల మేరకు వికారాబాద్ పోలీస్‌స్టేషన్ పరి ధిలో ఉన్న రౌడీషీటర్స్ నివాసప్రాంతాల్లో, పని చేసే ప్రాంతాలను పరి శీలించారు. ఎవ్వరూ కూడా చట్ట వ్యతిరేక మైన పనులు చేయకూడదన్నారు. రౌడీ షీటర్స్ పైన ఎల్ల ప్పుడు పోలీస్ అధికారుల నిఘా ఉం టుం దని, ఎవరైనా చట్ట వ్యతిరే కమైన కార్యకలా పాల్లో పాల్గొన్నట్లు తెలిస్తే చట్టప్ర కారం చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు.

పరిగి, జూలై 19 : పరిగి పట్టణంలోని 11వ వార్డుకు చెందిన బాల్‌రాజ్‌గౌడ్ కొద్ది రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతుండ డం తో హైదరాబాద్ యూత్ కరేజ్ సంస్థకు చెం దిన సల్మాన్‌ఖాన్ రూ.1.50లక్షల ఆర్థిక సా యం అందజేశారు. శుక్రవారం పరిగిలోని బాల్‌రాజ్ నివాసంలో ఆయనకు స్థానిక కౌన్సిలర్ ఎదిరె కృష్ణ, మన్నెగూడ బీఆర్ఎస్ నాయకులు ఆదిల్, నాయకులు షోయెబ్, కుర్వ నరేష్‌లతో కలిసి సల్మాన్‌ఖాన్ లక్షన్నర ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా సల్మాన్‌ఖాన్‌ను బాల్‌రాజ్ కుటుంబసభ్యులు సన్మానించి ధన్యవాదాలు తెలిపారు.

హస్నాబాద్ పాఠశాలను సందర్శించిన అధికారి

కొడంగల్, జూలై 19: మండలంలోని హస్నాబాద్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో పాటు గ్రామస్తులు పాఠశాల స్థితిగతులను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. పాఠశాలకు 80 సంవత్సరాల చరిత్ర ఉందని, ఉత్తమ విద్యను అందిస్తూ.. ఎంతో మంది విద్యావంతులై నేడు ఉన్నత స్థానాల్లో ఉన్నట్లు పేర్కొన్నారు. అటువంటి పాఠశాల నేడు శిథిలావసకు చేరుకొని భయం గుప్పెట్లో విద్యార్థులు చదువుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని తెలిపారు. చిన్న పాటి వర్షం వచ్చిన వర్షపు నీటితో గోడలు తడిసి విద్యుత్ షాక్‌కు ఏర్పడుతున్నట్లు తెలిపారు. విద్యుత్ సరఫరాను నిలిపి వేసుకొని బోధిస్తున్నట్లు ఉపాధ్యాయులు తెలిపారు. నూతన భవన నిర్మా ణం చేపట్టాలని కోరారు. స్పందించిన కడా ప్రత్యేకాధికారి ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని, తప్పకుండా భవన నిర్మాణం జరిగేలా చర్యలు తీసుకొంటానని హామీ ఇచ్చారు.

విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించాలి

విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేస్తున్న డాక్టర్ శ్రీదేవి-సురేష్ దంపతులు

పరిగి/ దోమ:జూలై 19: విద్యార్థులు ఒక లక్ష్యం ఏర్పరచుకొని చదవాలని, ఉన్నత విద్య అభ్యసిం చాలని అరేబియాలోని ఖాసిమ్ యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న హైదరా బాద్ వాసి డాక్టర్ శ్రీదేవి-సురేష్ దంపతులు పేర్కొన్నారు. శుక్రవారం పరిగి మండలంలోని మల్లెమోని గూడ, రావులపల్లి, దోమ మండలం బుద్లాపూర్, బ్రాహ్మణపల్లి పాఠశాలల్లో విద్యార్థులకు ఆమె ఉచితంగా నోటు పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చక్కగా చదువుకోవాలని చెప్పారు. విద్యను మించిన ఆస్తి లేదని, విద్యాదానాన్ని మించిన దానం లేదని పేర్కొన్నారు. చిన్నప్పటి నుంచి లక్ష్యం ఏర్పరచుకొని చదవడం ద్వారా ఉత్తమ విద్యార్థులుగా తయారు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో హరిశ్చంద్ర, కిష్టాపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు లాల్యానాయక్, జేఏసీ జిల్లా చైర్మన్ ముకుంద నాగేశ్వర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు, మాజీ సర్పంచ్‌లు మాధవులు, పాండునాయక్, సీఆర్‌పిలు శ్రీశైలం, రెడ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

గుంతలో దిగబడిన బస్సు

దోమ, జూలై 19: ఉన్న రోడ్లను కూడా మరమ్మతులు చేయలేక పోవడంతో పాటు కల్వర్టులు నిర్మించకపోవడంతో వాహనదా రులు, విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొన్న ఘటన దోమ మండల పరిధి లోని దాదాపూర్ గ్రామంలో చోటుచేసుకున్నది. శుక్రవారం ఉదయం ఓ ఆర్టీసీ బస్సు కల్వర్టు లేక తాత్కాలికంగా మరమ్మతులు చేసిన దగ్గర ఇరుక్కుపోయి విద్యార్థులు, ప్రయాణికులు గంటపాటు వేచి ఉన్నారు. ఇది గడిసింగాపూర్ నుంచి రంగారెడ్డిపల్లి దగ్గర మహబుబ్‌నగర్,కోస్గి రోడ్లను కలిపే ప్రధానా రహదారి. అక్కడి నుంచి చాలా గ్రామాలకు కనెక్టివిటి ఉన్న రహదారి. గతంలో గ్రామ పంచాయితీ నిధులతో కొంత మరమ్మతులు చేసినప్పటికీ వర్షాకాలం కారణంగా మళ్లీ గుంతల మయమైంది. ఈ సమస్య గురించి ఆర్‌అండ్‌బీ అధికారులల, స్థానిక ఎమ్మెల్యేల దృష్టికి తీసుకువెళ్ళినా ఇప్పటి వరకు స్పందన లేదని గ్రామ స్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే,ఆర్‌అండ్‌బి అధికారులు స్పందించి దాదాపూర్ రోడ్డుపై ఏర్పడిన గుంతలను మరమ్మతు చేయడంతో పాటుగా తక్షణమే కల్వర్టు నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

చార్జింగ్ మోటార్ సైకిల్ అందజేత

బొంరాస్‌పేట, జూలై 19 : దుద్యాల మండలంలోని లగచెర్ల గ్రామానికి చెందిన మున్నూరు నర్సింహులుకు ప్రభుత్వం దివ్యాంగుల కోటాలో మంజూరు చేసి చార్జింగ్ మోటారు సైకిల్‌ను శుక్రవారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శేఖర్ పంపిణీ చేశారు. చార్జింగ్ మోటార్ సైకిల్‌ను మంజూరు చేసిన సీఎం రేవంత్‌రెడ్డికి నర్సింహులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రవీందర్‌రెడ్డి, యుగంధర్‌రెడ్డి పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

బంట్వారం(కోట్‌పల్లి)జూలై19 : తొరుమామిడి గ్రామానికి చెందిన ఎర్ర తుల్జమ్మకు శుక్రవారం రూ 30వేల సీఎంఆర్ఎఫ్ చెక్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల ప్రధాన కార్యదర్శి శాఖం రాములు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వెంకటయ్య రైతులు, నాయకులు మోహన్‌రెడ్డి, శాఖం రాములు, సుధర్శన్, మున్నబాయ్, గౌస్‌పాషా, పద్మరావు, ఇసాక్, మాజీ కోఅప్షన్ మెంబర్ తౌఫీక్, చిన్న, రవిందర్ పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారం..

ధారూరు, జూలై 19:ధారూరు మండల కేంద్రంలో హనుమాన్ దేవాలయం దగ్గరలోని బీసీ కాలనీలో తాగునీటి సమస్య ఉందని రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లగానే వెంటనే స్పందించిన స్పీకర్ కాలనీలో నీటి సమస్య తీర్చాలని వెంటనే నిధులు మంజూరు చేశారు. శుక్రవారం కాలనీలో బోరు వేయడంతో సమస్య తీరిందని కాలనీ వాసులు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు అశోక్, బాబాఖాన్, ర మేష్, అంజయ్య, తదితరులు ఉన్నారు

చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి సన్మానం

యాలాల, జూలై19: చేవెళ్ల ఎంపీగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఘన విజయం సాధించడంతో శుక్ర వారం తాండూరు పట్టణం తులసీ గార్డెన్‌లో పార్టీ శ్రేణులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ... గతంలో తాండూరులో నాలుగు వేల మెజార్టీ వస్తే నేడు 80 వేల మెజార్టీ రావడం ఆనందంగా ఉందన్నారు. తనకు ఓటు వేసి గెలుపులో భాగ స్వామ్యమైన ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో చేవెళ్ల పార్లమెంటులో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేశ్, పట్టణ అధ్యక్షుడు నాగారం మల్లేశం, యాలాల మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

OLD AGE HOME

★ ఒమేగా హోంకేర్: వంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం॥ చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665.
NT-325766-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar
ARB. Claim No.237 of 2024
Between
SHRIRAM RAGHAVENDRA CHITS BR. Mahabubnagar ... **Disputant**
And
G. Monaiah and others ... **Opponents**
To **NOTICE**
1) G. Monaiah S/o G. Mogulappa, Aged : 33 years, Occ: Business, R/o H.No.8-154/2, Aledu Village, Kodangal Mandal, Vikarabad Dist.
2) M. Anil Kumar S/o M. Basappa, Aged : 45 years, Occ: Physical Education Teacher, O/o ZPHS, Dudyal Village, Bomraspet Mandal, Vikarabad Dist., R/o H.No.1-88, Kodangal Village & Mandal, Vikarabad Dist.,
3) M. Naveen Kumar S/o M. Chinna Baswaraj, Aged 32, Occ: Office Sub-Ordinate, O/o ZPHS, Dudyal Village, Bomaraspet Mandal, Vikarabad Dist, R/o H.No.1-72, Hasnabad Village, Kodangal Mandal, Vikarabad Dist.,
4) M. Prabhakar S/o M. Narayana, Aged: 42 years, Occ: Business, R/o H.No.1-92, Dudyal Village, Bomraspet Mandal, Vikarabad Dist.
5) M. Pandu Rangam S/o M. Narayana, Aged 45 years, R/o H.No.1-92, Dudyal Village, Bomraspet Mandal, Vikarabad Dist. ...**Opponents**

Sub: Claim for Recovery of Rs.4,95,556-00 (Rupees Four lakhs ninety five thousand five hundred and Fifty Six olny)

Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No. 7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on **27-07-2024** at **11-30A.M.** for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.

"By the order of the Arbitrator"
Mahabubnagar

S. MALLA REDDY Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415

రోడ్డు ఇలా.. నడిచేది ఎలా?

బొంరాస్‌పేట, జూలై 19 : మండ లంలోని కొత్తూరు నుంచి దేవనూరు వరకు గల మట్టి రోడ్డు అధ్వాన్నంగా తయారైంది. చినుకు పడితే చాలు చిత్త డిగా మారుతుంది. ఇటీవల కురు స్తున్న వర్షాలకు రోడ్లు బురదగా మారి ప్రజలు నడవడానికి, వాహనదారులు వెళ్లడానికి ఇబ్బందులు పడుతు న్నారు. కొత్తూరు, వడిచెర్లతో పాటు తండాల నుంచి నిత్యం ప్రజలు, విద్యార్థులు తాండూరుకు వెళ్తుం టారు. రోడ్డు గుంతలు పడి పాడైపోవడంతో వర్షాలు పడితే ప్రయాణ కష్టాలు రెట్టింప వుతు న్నాయి. రోడ్డును బాగు చేయాలని ప్రజలు ఎన్నో ఏళ్ల నుంచి కోరుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రభుత్వం స్పందించి తక్షణమే కొత్తూ రు-దేవనూరు రోడ్డును బాగు చేయా లని ప్రజలు కోరుతున్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్

వికారాబాద్, జూలై 19 : వికారాబాద్ మున్సిపాలిటి పరిధిలోని బూర్గు పల్లి లో డెంగ్యూ కేసు నమోదు కావడంతో మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్ శుక్ర వారం సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. డెంగ్యూ వ్యాధి రాకుండా దోమలను నివారించాలని, ప్రతి శుక్రవారం డ్రైడే పాటించి పరిసరాలను పరి శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. సిద్ధులూరు ప్రాథమిక ఆరోగ్య క్రేంద్రం డాక్టర్ నిఖిల్ కుమార్, సబ్ యూనిట్ అధికారి ప్రకాష్ మాట్లాడుతూ దోమలు కుట్టకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ప్రజలకు అవగాహణ కల్పించారు. వైద్య సిబ్బంది దోమ లార్వాలు చంపడానికి టిమోపాస్ పిచికారీ చేయించి సీజనల్ వ్యాధుల పట్ల అవగాహణ కల్పించారు. కార్యక్రమములో మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ యేసుదాస్, శానిటరీ జవాన్ ఉన్నారు

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి తాండూర్/కొడంగల్ ఇబ్రహీంపట్నం/మహేశ్వరం } 80966 77668 : 80966 77962